డిగ్రీలో భాష బోధన పూర్తి స్థాయిలో కొనసాగించాలి



సమావేశంలో పాల్గొన్న కోదండరాం, హరగోపాల్, నందిని సిధారెడ్డి తదితరులు

పంజాగుట్ట, మే 31 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కళాశాలల్లో భాష బోధన పూర్తి స్థాయిలో కొనసాగించాలని, భాష క్రెడిట్ల సంఖ్యను తగ్గించాలన్న ఉన్నత విద్యా మండలి నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. మాతృభాషపై ఎందుకు అంత చులకన అని వారు ప్రశ్నించారు. డిగ్రీ భాష బోధన పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీజేఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, కవి, రచయిత నందిని సిధారెడ్డి, తదితరులు మాట్లాడారు. విద్యార్థులకు ఆసక్తి కలిగించే విధంగా మూల్యాంకనం అవసరమని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ప్రభుత్వం మారినప్పుడల్లా విద్యా విధానాన్ని మార్చడం సరి అయిన పద్ధతి కాదని నందిని సిధారెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రామాచారి, ప్రొఫెసర్ మాయాదేవి, డాక్టర్ నీరజ, ఆది రమేష్‌కృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

'గాజాలో మానవ హక్కుల ఉల్లంఘన'

బర్కత్‌పుర, మే 31 (ఆంధ్రజ్యోతి): గాజాలో అమాయకులు, చిన్నారులు, మహిళలను ఇజ్రాయెల్ చంపేస్తూ మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతుందని, దీనికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహకారం అందిస్తున్నారని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం, సీపీఐ మాజీ ఎంపీ అజీజ్‌పాషా, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ ఆరోపించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పీపుల్స్ సాలిడారిటీ ఫర్ పాలస్తీనా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. యూఎన్‌వోతో పాటు ప్రపంచ దేశాలు స్పందించి పాలస్తీనీయులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్ శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించి పాలస్తీనీయులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలుసంఘాల నేతలు అబ్బాస్, మాథ్యూస్, ఉమర్ అహ్మద్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

జైలు జీవితం ఖైదీల్లో మార్పు తెచ్చేలా ఉండాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీజీ సౌమ్యమిశ్రా

సైదాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): జైలు జీవితం ఖైదీలకు శిక్ష కాకుండా, వారిని మార్చడానికి సహాయపడే మార్గదర్శకంగా ఉండాలని జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా సూచించారు. శనివారం చంచల్‌గూడలోని సీకా కాన్ఫరెన్స్ హాల్‌లో శిక్ష ప్రణాళిక, చొరవ ప్రాజెక్టును డీజీ ప్రారంభించారు. శిక్ష అనేది ఖైదీలకు పునరావాసం, సమాజంలో వారి పునః నవీకరణకు మద్దతు ఇవ్వడానికి వ్యక్తిగతీకరించిన వ్యూహమని అన్నారు. జైలు సిబ్బంది, మనస్తత్వవేత్తలు, విద్యావేత్తలు ఖైదీలు సహకార ప్రయత్నాల ద్వారా శిక్ష ప్రణాళిక ఏర్పర్చుకోవడం కోసం డైనమిక్ ఫ్రేమ్ వర్క్ అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐజీ డాక్టర్ ఎం.ఆర్.అహ్మద్, ఐజీలు వై.రాజేష్, మురళీబాబు, డీఐజీలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, జైలు సూపరింటెండెంట్లు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

టెన్త్ సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు

హైదరాబాద్ సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు నిబంధనలు అమల్లో ఉంటాయని సీపీ అవినాశ్ మహంతి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3 నుంచి 13 వరకు జరుగనున్న పరీక్షల సందర్భంగా ఆయా కేంద్రాల వద్ద ఎక్కువ మంది గూమిగూడి ఉండడం నిషేధమని, అదేవిధంగా 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్‌లు, ఇంటర్నెట్ కేంద్రాలు మూసివేయాలని సూచించారు. ఈ నిబంధనలు 3వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సీపీ పేర్కొన్నారు.

నాలాల కబ్జాపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదులకు ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో నాలాల కబ్జాను అరికట్టడంపై హైడ్రా దృష్టి సారించింది. ఈ మేరకు ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ఫిర్యాదులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. జూన్‌తో పాటు అవసరమైతే జూలైలో కూడా నాలాల సమస్యలపైనే ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ పరిధిలో నాలాల కబ్జాలకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. నాలా ఆక్రమణకు గురైనట్టు రుజువు చేసే చిత్రాలు పాతవి, ప్రస్తుతానివి కూడా తీసుకొచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.

'టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను నిలిపివేయాలి'

హైదరాబాద్ సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి): టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలిపివేయాలని ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొన్యాల మల్లికార్జున్‌రెడ్డి విద్యాశాఖను డిమాండ్ చేశారు. జీఓ 25ను తక్షణమే సవరించి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి, పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించిన అధికారులు వాటి ఫలితాలు చూడకుండానే జూన్ 13 నాడే సర్దుబాటు అయిన టీచర్లు జాయిన్ కావాలని ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం అనాలోచిత చర్యకు నిదర్శనమన్నారు. బడిబాట పూర్తయిన తర్వాత జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేయాల్సిన టీచర్ల సర్దుబాటును జూన్ 13 వరకే చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను భ్రష్టు పట్టించడమేనన్నారు.

'ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

గన్‌పార్క్, మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులను జారీ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శనివారం నగరంలోని గన్‌పార్కు వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక, మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం, తొలి దశ ఉద్యమకారుల ఫోరం, తెలంగాణ ఉద్యమకారుల వేదిక, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కోదండరాం హాజరై ఉద్యమకారులకు మద్దతు తెలిపి, వారి డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యమ నేతలు రామగిరి ప్రకాశ్, నగేశ్, చంద్రన్న ప్రసాద్, అంజలి, లావణ్య, సుజి, స్వరూపరాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అప్పుడే పుట్టిన బిడ్డ, బాలింత మృతి

- బాలానగర్ పీహెచ్‌సీలో ఘటన

హైదర్‌నగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): బాలింత, ఆమెకు పుట్టిన బిడ్డ మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కేపీహెచ్‌బీ ఫోర్త్‌ఫేజ్‌కు చెందిన సామ్యూల్, అరుణ (22) దంపతులు. వీరికి ఏడాది క్రితం వివాహమైంది. సామ్యూల్ ఆటో డ్రైవర్. నిండు గర్భిణిగా ఉన్న అరుణకు శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో పురిటినొప్పులు తీవ్రం కావడంతో ఆశా కార్యకర్తకు సమాచారం అందించడంతో వారు వెంటనే బాలానగర్ పీహెచ్‌సీకి తరలించారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎంలు శనివారం ఉదయం 7.30 గంటల ప్రాంతంలో అరుణకు డెలివరీ చేయగా.. బాబుకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం పుట్టిన బిడ్డ స్పందించడం లేదని, నిలోఫర్ ఆస్పత్రికి తరలించాలని ఏఎన్‌ఎంలు, ఇతర సిబ్బంది కుటుంబసభ్యులకు సూచించారు. వారు బాబును ఆస్పత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఇదిలా ఉండగా, డెలివరీ అనంతరం ఉదయం 8 గంటల ప్రాంతంలో అరుణ పరిస్థితి కూడా విషమించడంతో ఆమెను బాలానగర్ పీహెచ్‌సీ సిబ్బంది సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. కాగా, పీహెచ్‌సీ వైద్యుల నిర్లక్ష్యంతోనే అరుణ, ఆమెకు పుట్టిన బిడ్డ చనిపోయారంటూ బంధువులు ఆరోపించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



చంద్రనాయక్ తండాలోని రోడ్లపై ఏర్పడ్డ గోతుల్లో నిలిచిన మురుగునీరు



గుట్టలబేగంపేటకు వెళ్లే దారిలో రోడ్డు

రహదారులు గుంతలమయం



అయ్యప్ప సొసైటీ రోడ్డుపై నీరు

- ప్రమాదాల బారిన వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

హైటెక్‌సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో బహుళ అంతస్థుల భవనాల నిర్మాణం జరుగుతున్నా, రహదారులకు మాత్రం మరమ్మతులు చేయడం లేదు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ప్రాంతంలో రహదారులు సక్రమంగా లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాదాపూర్ పరిధిలో ఏ రోడ్డు చూసినా గుంతలమయమే. పర్వతనగర్ సిగ్నల్ నుంచి సైబర్‌టవర్ వరకు వెళ్లే 100 ఫీట్ల రోడ్డుకు ఆనుకుని ఉన్న అంతర్గత రహదారులు శిథిలమయ్యాయి. జైహింద్ ఎన్‌క్లేవ్ సిగ్నల్ వద్ద నుంచి 60 ఫీట్ల రోడ్డులో అతి పెద్ద భవనాల నిర్మాణం జరుగుతుంది. ప్రధాన రోడ్డు నుంచి లోపలకు వెళ్లే మార్గమంతా గుంతలు పడింది. ఆ మార్గంలో రాత్రి వేళ వెళ్లే ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి గాయపడుతున్నారు. చంద్రనాయక్ తండాలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. నూతనంగా నిర్మిస్తున్న భవనాలకు పైపులైన్, డ్రైనేజీ కనెక్షన్ల కోసం సంబంధిత అధికారులతో సంబంధం లేకుండా నిర్మాణదారులు రోడ్డును తవ్వేస్తున్నారు. లక్షలాది రూపాయల వ్యయంతో ప్రభుత్వం నిర్మించిన సీసీ రోడ్లను ఎక్స్‌కవేటర్ సహాయంతో తవ్వి వదిలేస్తున్నారు. దీంతో ఆ గుంతల్లో వర్షపు నీరు మురుగునీరు చేరుతున్నాయి. ఈ విషయం తెలియక వాహనదారులు గుంతలో పడిపోతున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించి రహదారుల మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి : ఈటల



ధర్నా చేస్తున్న ఈటల, కార్పొరేటర్లు

ఖైరతాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): శివారు ప్రాంతాల్లో తాగునీటి సమస్యలపై కార్పొరేటర్లు ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా స్పందించడం లేదని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆయన పలువురు కార్పొరేటర్లతో కలిసి జలమండలి ప్రధాన కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యాలయం మెట్లపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయపరమైన మీటింగులే తప్ప సమస్యలపై స్పందించడంలేదని ఆరోపించారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధితోపాటు శివారు ప్రాంతాల్లో రెండు నెలల్లోపు తాగునీరు ఇవ్వకపోతే జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూగర్భ డ్రైనేజీ, ఎస్ఎన్‌డీపీ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జలమండలి ఎండీ అశోక్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నవజీవన్‌రెడ్డి, అరుణాసురేందర్ యాదవ్, పవన్, వంగా మధుసూదన్‌రెడ్డి, ప్రేమేశ్వర్‌రెడ్డి, ఆకుల శ్రీవాణి, కొప్పుల నర్సింహారెడ్డి, లచ్చిరెడ్డి, నర్సింహగుప్తా, శ్రవణ్, శ్రీవాణి, చేతనహరీష్, తారచంద్రారెడ్డి, శేషగిరి, మహేందర్ పాల్గొన్నారు.

రెండోసారి విరిగిపడిన భారీ వృక్షం.. రేకులు ధ్వంసం



ఇందిరానగర్‌లో రెండోసారి విరిగిన రాగిచెట్టు

ఖైరతాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): ఇటీవలే ఐదు రోజుల క్రితం ఖైరతాబాద్ ఇందిరానగర్ కాలనీలో ఒక భారీ రాగి చెట్టు విరిగిపడింది. ఆ సమయంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కావడంతో స్థానికులు జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదు చేశారు. దీంతో అక్కడకు వచ్చిన సిబ్బంది విరిగిపడ్డ కొమ్మలను తీసుకెళ్లి విరగడానికి సిద్ధంగా ఉన్న కొమ్మలను అలాగే వదిలేశారు. శనివారం అవి ఒక్కసారిగా విరిగి స్థానికంగా ఉన్న రేకుల ఇళ్లపై పడడంతో రేకులు ధ్వంసమయ్యాయి. జీహెచ్‌ఎంసీ అర్బన్ బయోడైవర్సిటీ విభాగం అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి విరిగిపోయేలా ఉన్న చెట్లకొమ్మలను వెంటనే తొలగించాలని వారు కోరుతున్నారు.

సచివాలయ ముట్టడికి యత్నించిన 317 జీవో బాధితులు

- అరెస్ట్ చేసిన పోలీసులు



ఆందోళనకారులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

ఖైరతాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలు, జోన్లకు వెంటనే బదిలీలు చేయాలని 317 జీవో బాధితులు శనివారం సచివాలయ ముట్టడికి యత్నించారు. విడతల వారీగా వచ్చిన వారిని వచ్చినట్టు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ ఎలాంటి ఆర్థిక భారం లేని తమ డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. 317 సబ్ కమిటీ వేసిన అనంతరం 8 నెలల తర్వాత ముఖ్యమంత్రికి రిపోర్టు ఇచ్చినా, అది ఇంతవరకు బయటకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 80 మందిని సైఫాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి పలు పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

హైదరాబాద్ సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): అంకిత భావంతో పని చేసే ఉద్యోగులకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ అన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని వివిధ కేటగిరీల్లో పనిచేసిన 21 మంది ఉద్యోగులు శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. అలాగే సర్వీస్ పెన్షనరీ బెనిఫిట్స్ పత్రాలు అందజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, రిటైర్‌మెంట్ పొందిన వారు తమ కుటుంబంతో ఆనందంగా గడపాలని సూచించారు.

నిమ్స్ ఉద్యోగుల పదవీ విరమణ

నిమ్స్, మే 31 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.బీరప్ప ఉద్యోగుల సేవలను కొనియాడారు. నిమ్స్ ఆస్పత్రిలోని పలు విభాగాల్లో పదవీ విరమణ పొందిన ఉద్యోగులను శనివారం నిమ్స్ లెర్నింగ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన సత్కరించారు. పదవీ విరమణ పొందిన వారిలో పి.త్రిలోక్, జి.అశోక్, బి.పూర్ణచందర్, సీహెచ్ శ్రీనివాస్, వివేకానంద, బి.పద్మావతి, ఎలిజబెత్ రాణి యేరువా, దేవాదాసి మెర్సీన్ ఉన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శాంతివీర్, ప్రొఫెసర్ సుజాత పట్నాయక్, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు సుజాత, దయాకర్, మీడియా అధికారి సత్యగౌడ్, శ్రీనివాసులు, జ్యోతి, శైలజ, ఆశాలత, విజయ, భరత్ భూషణ్ పాల్గొన్నారు.

వాటర్‌బోర్డులో జీఎంల ఉద్యోగ విరమణ

హైదరాబాద్ సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డులో జనరల్ మేనేజర్లు వి.అశోక్, సాయిరమణ, ఎస్.రమేష్, కె.రవీందర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ సత్తార్, మేనేజర్ ప్రభాకర్‌రెడ్డి శనివారం ఉద్యోగ విరమణ పొందారు. వీరిని ఉన్నతాధికారులు అభినందించారు.

పదవీవిరమణ ఉద్యోగానికే.. వయస్సుకు కాదు

పంజాగుట్ట, మే 31 (ఆంధ్రజ్యోతి): పదవీవిరమణ ఉద్యోగానికే వయస్సుకు కాదని జీహెచ్‌ఎంసీ సర్కిల్-19 డీఎంసీ జకియా సుల్తానా అన్నారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ చేసిన సర్కిల్-19 ఇంజనీరింగ్ విభాగం ఈఈ రాజకుమార్‌ను సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ కమల్ ఉద్దీన్, డీఈ రామచంద్రరాజు, భానుచందర్, ఏఈలు అవినాష్, భరత్, మధురానగర్ సంక్షేమ సమితి ఉపాధ్యక్షుడు మనోహర్‌రావు, ప్రధాన కార్యదర్శి కోడె సాంబశివరావు, సంయుక్త కార్యదర్శి హనుమంతరావు, కోశాధికారి సుగుణ, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భరతనాట్య నృత్య రూపకం

మాదాపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో శనివారం ఓంకార పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ చెన్నై గురువు నాట్యరత్నం ప్రతీష్ శివానందం, గురువు షీబా ప్రతీష్‌గారి శిష్యబృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, పదం, కాలభైరవం, కీర్తనం, తాండవం, హరిస్తోత్రం, శంభో మహాదేవ, రామాష్టకం, నర్సింహ కౌత్తం, రాగమాలిక జతిస్వరం థెయ్యమ్, అయ్యప్పన్ మొదలైన అంశాలను కళాకారులూ మోనిష, సాధనశ్రీ, జోషిక, జీవన, కార్తీక, పూర్విత, నేత్ర, శుభ, మేఘ ప్రదర్శించి మెప్పించారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఖైరతాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీనిపై ప్రకటన చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కదిరవన్ పలనికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర మహిళా విభాగం వైస్‌చైర్మన్ అంజలికుమారి, ప్రధాన కార్యదర్శి కందుల ధనలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకారులను మోసగించిందని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు చంద్రన్న, ప్రసాద్, భోగిరాల సుజి, లావణ్య, సునీత, మొత్కూరు మల్లేష్, యాదయ్య, రాజయ్య పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలి

బేగంపేట, మే 31 (ఆంధ్రజ్యోతి): బస్తీల్లో పారిశుధ్యంకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమ అన్నారు. శనివారం సనత్‌నగర్ డివిజన్‌లోని అల్లావుద్దీన్ కోఠిలో అధికారులతో కలిసి ఆమె పర్యటించారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లను శుభ్రం చేసేవారు రాకపోవడంతో బస్తీల్లో పారిశుధ్యం నెలకొందని, బస్తీ దవాఖానలో తాగునీరు అందుబాటులో ఉండడం లేదని, నిత్యం మురుగు సమస్య నెలకొందని, వీటికి తోడు వీధిదీపాలు వెలగడం లేదని మహిళలు నీలిమ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న జీహెచ్‌ఎంసీ అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున పారిశుధ్య సమస్య లేకుండా చూడడంతోపాటు నీరు రోడ్లపై నిల్వకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఖమర్ అమీద, నాయకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డిఫెన్స్‌లో ఉద్యోగాల పేరుతో మోసం

బేగంపేట, మే 31 (ఆంధ్రజ్యోతి): రక్షణ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని రసూల్‌పురలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రసూల్‌పురకు చెందిన ఎ.శ్రీనివాస్ ప్రైవేట్ ఉద్యోగి. గత సంవత్సరం సెప్టెంబరులో తన సోదరుడు రాజు ద్వారా బోయిన్‌పల్లికి చెందిన శ్రావణ్‌కుమార్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. రక్షణ రంగంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలు ఉన్నాయని, కొంత నగదు ఖర్చు పెడితే ఇప్పిస్తానని చెప్పాడు. దీంతో తన కుమార్తె వైష్ణవి, మేనల్లుడి భార్య అరుణకు ఉద్యోగం కోసం రూ. 52 వేలను శ్రవణ్‌కుమార్‌కు ఫోన్ పే ద్వారా శ్రీనివాస్ చెల్లించాడు. ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో ఈనెల 30వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



నూతన కమిటీ సభ్యులతో శశిధర్‌రెడ్డి

బీజేపీ బేగంపేట డివిజన్ నూతన కమిటీ

బేగంపేట, మే 31 (ఆంధ్రజ్యోతి): బీజేపీ బేగంపేట డివిజన్ నూతన కమిటీని శనివారం నియమించారు. డివిజన్ అధ్యక్షుడిగా మహేష్‌కుమార్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా వెంకటేష్‌యాదవ్, ఆర్.సంతోష్, బి.జయమ్మ, సి.కాంత్రికుమార్, కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా టి.శ్రావణ్, ఎం.బాబురావు, కార్యదర్శులుగా ఎం.నాగేశ్వరరావు, ఎస్.రేణుక, కె.అనిల్, పోతుల వేణు, గణేశ్, కోశాధికారిగా జి.శ్రీలత నియమితులయ్యారు. వీరికి ఆ పార్టీ జిల్లా నాయకులు అశోక్‌యాదవ్, విజ్జిలాల్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి నియామకపత్రాలను అందజేశారు. బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అవుట్‌స్టాండింగ్ బిజినెస్ లీడర్ షిప్ అవార్డు

హైదరాబాద్ సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): మీడియా కమ్యునికేషన్ రంగంలో ఏఐ ఆధారిత సేవలను అభివృద్ధి చేసిన నగరానికి చెందిన డిజిటల్ ఐకాన్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ కెంబరు సతీష్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కింది. డిజిటల్ రంగంలో ఆయన సేవలను గుర్తించిన ఇండియన్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ అసోసియేషన్(ఐఈడీఆర్ఏ) అవుట్‌స్టాండింగ్ బిజినెస్ లీడర్ షిప్ అవార్డును ప్రకటించింది. ఢిల్లీలో శనివారం జరిగిన ఆత్మనిర్భర భారత్ కార్యక్రమంలో కేంద్రమంత్రి రాందాస్ అథవాలే చేతుల మీదుగా సతీష్ అవార్డు అందుకున్నారు.

హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ఎంప్లాయీస్ సొసైటీ ఎన్నికలు వాయిదా వేయాలి

పంజాగుట్ట, మే 31 (ఆంధ్రజ్యోతి): హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు వాయిదా వేయాలని, బోగస్ ఓటర్లను తొలగించాలని సొసైటీ సభ్యులు డిమాండ్ చేశారు. చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబసభ్యులలో ఒకరి పేరు చేర్చాలని, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో ఉన్న సభ్యుల లిస్ట్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని వారు అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సొసైటీ మాజీ కన్వీనర్ కె.కె.డి.ప్రసాద్, మాజీ అధ్యక్షుడు జి.నాగేశ్వరరావు, పృథ్వీరాజ్, వి.రఘునందన్‌రావు, కె.జయకుమారి, తదితరులు మాట్లాడారు. సహకార శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతోనే తాము ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. 44 సంవత్సరాలుగా కష్టపడుతున్నామని, తమ ప్లాట్లను తాము కాపాడుకుంటామని తెలిపారు. సమావేశంలో సొసైటీ సభ్యులు మధుసూదన్‌రావు, వెంకట్ పాల్గొన్నారు.

అలరించిన అన్నమయ్య సంకీర్తనలు



నృత్యం చేస్తున్న కళాకారులు

బంజారాహిల్స్, మే 31 (ఆంధ్రజ్యోతి): అన్నమయ్యపురంలో అన్నమాచార్య భావనా వాహిని సంస్థ వ్యవస్థాపకురాలు, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా.శోభారాజు ఆధ్వర్యంలో శనివారం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం, అన్నమయ్య అష్టోత్తరం, అన్నమ గాయత్రి, గురు స్తుతితో ఆలపించిన సంకీర్తనలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్వరసిద్ధి వేంకటేశ్వరస్వామివారికి కూచిపూడి నృత్యార్చన సమర్పించారు. అందులో భాగంగా 'కృతి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ గురువు లలితా రమేష్' వారి బృందం "పి.కృతి, రునిత్విక, జగ్వి, పి.నిహారికరెడ్డి, పి.వైష్ణవి, వాన జాహ్నవి నాగవరద, వాన హృత్వి నాగ జయ, గులివె నన్నిద్, ఔసలి శాన్వి, ఆర్.హాశ్విత, బి.సమన్వి, డి.గీతాన్విత, మెరుగు చరిష్మా, తన్మయి, సి.లోలితాలిన ప్రతీక, పి.చైత్ర, విద్య వేముగంటి, అక్షయ, కోడూరి సమన్వి, సి.హెచ్.త్రిషిక, శివాన్ని సాహూ, జి.గాయత్రి, డి.శివరుత్విక, వి.ప్రసూన, ప్రణీత, ధృతిక" సంయుక్తంగా ప్రదర్శనలు ఇచ్చారు. "ఏకదంతాయ, వినరో భాగ్యము, శుద్ధ బ్రహ్మ, జగడపు చనువుల, పరమ పురుషుడు, రంగని కళ్యాణం, శ్రీమన్నారామాయణ, అలరులు కురియగ, బ్రహ్మమొక్కటే, కొలువైతివా రంగసాయి, దేవ దేవం భజే, మాడు షైక్కుం" అనే సంకీర్తనలకు భక్తిశ్రద్ధలతో కూచిపూడి నృత్య ప్రదర్శనల ద్వారా కనువిందు చేశారు.

పొగాకు, మాదకద్రవ్యాలను నిర్మూలించాలి

పంజాగుట్ట, మే 31 (ఆంధ్రజ్యోతి): పొగాకు, మాదక ద్రవ్యాలను సమూలంగా నిర్మూలించాలని నిమ్స్ నెఫ్రాలజీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీభూషణ్ రాజు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ధూమపానం వల్ల అనేక మంది మృతిచెందుతున్నారని, కేంద్ర ప్రభుత్వం ఈ-సిగరెట్లను నిషేధించిందని తెలిపారు. డాక్టర్ ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, డాక్టర్ రావూస్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నో టొబాకో డే సందర్భంగా నో టొబాకో మాసం ముగింపు కార్యక్రమం శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. పొగాకు వాడకం వల్ల వచ్చే వ్యాధుల కరపత్రాన్ని ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఓ.నాగేశ్వరరావు, దైవజ్ఞ శర్మ, డాక్టర్ దీపిక తదితరులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సినీ సంగీత దర్శకులు బల్లేపల్లి మోహన్, డాక్టర్ చిట్టిబాబు, బోగరాజు, భీమ్‌రావు పాల్గొన్నారు.

డిగ్రీలో భాష బోధన పూర్తి స్థాయిలో కొనసాగించాలి


సమావేశంలో పాల్గొన్న కోదండరాం, హరగోపాల్, నందిని సిధారెడ్డి తదితరులు

పంజాగుట్ట, మే 31 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కళాశాలల్లో భాష బోధన పూర్తి స్థాయిలో కొనసాగించాలని, భాష క్రెడిట్ల సంఖ్యను తగ్గించాలన్న ఉన్నత విద్యా మండలి నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. మాతృభాషపై ఎందుకు అంత చులకన అని వారు ప్రశ్నించారు. డిగ్రీ భాష బోధన పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీజేఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, కవి, రచయిత నందిని సిధారెడ్డి, తదితరులు మాట్లాడారు. విద్యార్థులకు ఆసక్తి కలిగించే విధంగా మూల్యాంకనం అవసరమని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ప్రభుత్వం మారినప్పుడల్లా విద్యా విధానాన్ని మార్చడం సరి అయిన పద్ధతి కాదని నందిని సిధారెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రామాచారి, ప్రొఫెసర్ మాయాదేవి, డాక్టర్ నీరజ, ఆది రమేష్, కృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

'గాజాలో మానవ హక్కుల ఉల్లంఘన'

బర్కత్‌పుర, మే 31 (ఆంధ్రజ్యోతి): గాజాలో అమాయకులు, చిన్నారులు, మహిళలను ఇజ్రాయెల్ చంపేస్తూ మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతుందని, దీనికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహకారం అందిస్తున్నారని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం, సీపీఐ మాజీ ఎంపీ ఆజీజ్‌పాషా, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ ఆరోపించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో పీపుల్స్ సాలిడారిటీ ఫర్ పాలస్తీనా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. యూఎన్‌వోతో పాటు ప్రపంచ దేశాలు స్పందించి పాలస్తీనీయులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్ శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించి పాలస్తీనీయులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలుసంఘాల నేతలు అబ్బాస్, మాథ్యూస్, ఉమర్ అహ్మద్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

జైలు జీవితం ఖైదీల్లో మార్పు తెచ్చేలా ఉండాలి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీజీ సౌమ్యమిశ్రా

సైదాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): జైలు జీవితం ఖైదీలకు శిక్ష కాకుండా, వారిని మార్చడానికి సహాయపడే మార్గదర్శకంగా ఉండాలని జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా సూచించారు. శనివారం చంచల్‌గూడలోని సీకా కాన్ఫరెన్స్ హాల్‌లో శిక్ష, ప్రణాళిక, చొరవ ప్రాజెక్టును డీజీ ప్రారంభించారు. శిక్ష అనేది ఖైదీలకు పునరావాసం, సమాజంలో వారి పునః నవీకరణకు మద్దతు ఇవ్వడానికి వ్యక్తిగతీకరించిన వ్యూహమని అన్నారు. జైలు సిబ్బంది, మనస్తత్వవేత్తలు, విద్యావేత్తలు ఖైదీలు సహకార ప్రయత్నాల ద్వారా శిక్ష ప్రణాళిక ఏర్పర్చుకోవడం కోసం డైనమిక్ ఫ్రేమ్ వర్క్ అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐజీ డాక్టర్ ఎం.ఆర్.అహ్మద్, ఐజీలు వై.రాజేష్, మురళీబాబు, డీఐజీలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, జైలు సూపరింటెండెంట్లు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

టెన్త్ సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు

హైదరాబాద్ సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు నిబంధనలు అమల్లో ఉంటాయని సీపీ అవినాశ్ మహంతి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3 నుంచి 13 వరకు జరుగనున్న పరీక్షల సందర్భంగా ఆయా కేంద్రాల వద్ద ఎక్కువ మంది గూమిగూడి ఉండడం నిషేధమని, అదేవిధంగా 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్‌లు, ఇంటర్నెట్ కేంద్రాలు మూసివేయాలని సూచించారు. ఈ నిబంధనలు 3వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సీపీ పేర్కొన్నారు.

నాలాల కబ్జాపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదులకు ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో నాలాల కబ్జాను అరికట్టడంపై హైడ్రా దృష్టి సారించింది. ఈ మేరకు ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ఫిర్యాదులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. జూన్‌తో పాటు అవసరమైతే జూలైలో కూడా నాలాల సమస్యలపైనే ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ పరిధిలో నాలాల కబ్జాలకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. నాలా ఆక్రమణకు గురైనట్టు రుజువు చేసే చిత్రాలు పాతవి, ప్రస్తుతానివి కూడా తీసుకొచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.

'టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను నిలిపివేయాలి'

హైదరాబాద్ సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి): టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలిపివేయాలని ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొన్యాల మల్లికార్జున్‌రెడ్డి విద్యాశాఖను డిమాండ్ చేశారు. జీఓ 25ను తక్షణమే సవరించి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి, పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించిన అధికారులు వాటి ఫలితాలు చూడకుండానే జూన్ 13 నాడే సర్దుబాటు అయిన టీచర్లు జాయిన్ కావాలని ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం అనాలోచిత చర్యకు నిదర్శనమన్నారు. బడిబాట పూర్తయిన తర్వాత జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేయాల్సిన టీచర్ల సర్దుబాటును జూన్ 13 వరకే చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను భ్రష్టు పట్టించడమేనన్నారు.

'ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

గన్‌పార్క్, మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులను జారీ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శనివారం నగరంలోని గన్‌పార్కు వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక, మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం, తొలి దశ ఉద్యమకారుల ఫోరం, తెలంగాణ ఉద్యమకారుల వేదిక, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కోదండరాం హాజరై ఉద్యమకారులకు మద్దతు తెలిపి, వారి డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యమ నేతలు రామగిరి ప్రకాశ్, నగేశ్, చంద్రన్న ప్రసాద్, అంజలి, లావణ్య, సుజి, స్వరూపరాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అప్పుడే పుట్టిన బిడ్డ, బాలింత మృతి

● బాలానగర్ పీహెచ్‌సీలో ఘటన

హైదర్‌నగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): బాలింత, ఆమెకు పుట్టిన బిడ్డ మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కేపీహెచ్‌బీ ఫోర్త్‌ఫేజ్‌కు చెందిన సామ్యూల్, అరుణ (22) దంపతులు. వీరికి ఏడాది క్రితం వివాహమైంది. సామ్యూల్ ఆటో డ్రైవర్. నిండు గర్భిణిగా ఉన్న అరుణకు శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో పురిటినొప్పులు తీవ్రం కావడంతో ఆశా కార్యకర్తకు సమాచారం అందించడంతో వారు వెంటనే బాలానగర్ పీహెచ్‌సీకి తరలించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు శనివారం ఉదయం 7.30 గంటల ప్రాంతంలో అరుణకు డెలివరీ చేయగా.. బాబుకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం పుట్టిన బిడ్డ స్పందించడం లేదని, నిలోఫర్ ఆస్పత్రికి తరలించాలని ఏఎన్ఎంలు, ఇతర సిబ్బంది కుటుంబసభ్యులకు సూచించారు. వారు బాబును ఆస్పత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఇదిలా ఉండగా, డెలివరీ అనంతరం ఉదయం 8 గంటల ప్రాంతంలో అరుణ పరిస్థితి కూడా విషమించడంతో ఆమెను బాలానగర్ పీహెచ్‌సీ సిబ్బంది సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. కాగా, పీహెచ్‌సీ వైద్యుల నిర్లక్ష్యంతోనే అరుణ, ఆమెకు పుట్టిన బిడ్డ చనిపోయారంటూ బంధువులు ఆరోపించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

త్వరలో మినీ 'గాంధీ'కి గ్రీన్‌సిగ్నల్!

అడ్డగుట్ట యూపీహెచ్‌సీ బోయబస్తీ కమ్యూనిటీహాలుకు తరలింపు

అడ్డగుట్ట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజవర్గానికి గుండెకాయ లాంటిది అడ్డగుట్ట డివిజన్. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుకు అడ్డగుట్ట ప్రజలంటే అభిమానం. ఇక్కడి ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఏది ఏమైనా అడ్డగుట్టలో మినీ ప్రభుత్వ ఆస్పత్రి నిర్మించాలన్నదే ఎమ్మెల్యే లక్ష్యం. అడ్డగుట్టలో దాదాపు 47వేల జనాభా కలిగిన ఈ ప్రాంతంలో అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్యపరంగా గాంధీ ఆస్పత్రికి వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం స్థలంలోనే రూ 13.50 కోట్ల వ్యయంతో 30 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాన్ని తుకారాంగేట్ బోయబస్తీ కమ్యూనిటీ హాలులోకి తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.


2023 సెప్టెంబరులో ముప్పై పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పద్మారావు

● అడ్డగుట్టలోని ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు 2023 సెప్టెంబరు శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి ఎమ్మెల్యే ఎన్నికలు, ఎమ్మెల్సీల ఎన్నికలు రావడంతో కొంత జాప్యం జరిగింది. ఏది ఏమైనా ఈ ఆస్పత్రిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎప్పటికైనా ఇక్కడ మినీ గాంధీ ఆస్పత్రి నిర్మించాలన్నదే ప్రత్యేక లక్ష్యం. ఆరు నెలల క్రితం అడ్డగుట్ట ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో కొత్త ఆస్పత్రి నిర్మాణం చేపడితే ఎలా ఉంటుందన్న ఆలోచనతో ఎమ్మెల్యే స్థల పరిశీలన చేశారు. ఇక్కడ ఉన్న ఆస్పత్రిని మరోచోటకు తరలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దగ్గర్లోనే తాత్కాలిక ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేయడంతో తుకారాంగేట్ బోయబస్తీలో కమ్యూనిటీహాలులో ఏర్పాటు చేస్తున్నారు.


అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం


బోయబస్తీలో సిద్ధమవుతున్న తాత్కాలిక ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం

నిర్మాణం ప్రారంభిస్తాం



అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రాన్ని తాత్కాలికంగా తుకారాంగేట్ బోయబస్తీలోని గంగపుత్ర సంఘంలో ఉన్న జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాలులోకి తరలిస్తాం. దీనికోసం జీహెచ్ఎంసి అధికారులతో అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. యూపీహెచ్‌సీని అక్కడికి తరలించిన అనంతరం వెంటనే ఆస్పత్రి నిర్మాణం త్వరితగతన పూర్తి చేసేందుకు దృష్టి పెడతాం. ప్రజలు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతోనే మినీ గాంధీ ఆస్పత్రికి శ్రీకారం చుడుతున్నాం.

- ఎమ్మెల్యే పద్మారావు

అందుబాటులో ఉంటుంది



ఈ ప్రాంతంలో అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్యపరంగా గాంధీ ఆస్పత్రికి వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అడ్డగుట్టలో ముప్పై పడకల ఆస్పత్రి నిర్మిస్తే తుకారాంగేట్, మల్కాజిగిరి, లాలాపేట్, శాంతినగర్, మెట్టుగూడ, హనుమాన్‌పేట్ ప్రాంతాల వారికి ఇక్కడ ఈ ఆస్పత్రి అందుబాటులో ఉంటుంది.

- నక్కా మధు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు

రామన్నకుంటను సుందరీకరిస్తాం : ఎమ్మెల్యే

బోయినపల్లి, మే 31(ఆంధ్రజ్యోతి) : కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయినపల్లిలోని రామన్నకుంట చెరువు రూపురేఖలు మారనున్నాయి. గత ప్రభుత్వాలు పట్టించుకోని రామన్నకుంటను సుందరీకరించి చూపిస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హెచ్ఎండీఏ అధికారులకు సోమవారం విజ్ఞప్తి చేస్తూ లేఖను అందించి, శనివారం రామన్నకుంట చెరువును ఎమ్మెల్యే శ్రీగణేష్, హెచ్ఎండీఏ ఏఈ రంజిత్, కంటోన్మెంట్ బోర్డు అధికారులు, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌లతో కలిసి పరిశీలించారు. ఈ క్రమంలో సుందరీకరణ కోసం అయ్యే ఖర్చులకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువుగట్టుపై వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు ఆహ్లాద వాతావరణం కల్పించేవిదంగా చర్యలు తీసుకోవాలని గతంలోనే కంటోన్మెంట్ బోర్డు అధికారులను కోరినట్లు తెలిపారు.

చెరువును నీటిని శుద్ధి చేసి కూర్చోవడానికి బెంచీలు, చెరువు చుట్టూ జాలి, పచ్చని చెట్లు నాటి అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులైనా తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వంలోని నాయకులు చెరువును అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పారు తప్ప పనులు చేపట్టలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ అభివృద్ధికి సహకరిస్తున్న బోర్డు సీఈఓ మధుకర్ నాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మార్కెట్ యార్డ్ సభ్యుడు సాయి శరత్, కాంగ్రెస్ నాయకులు సదా, అజయ్, ప్రవీణ్, మాల్యాద్రి, స్థానికులు సంతోషి, చరణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ధర్నా చేస్తా

● ఎమ్మెల్యే శ్రీగణేష్

మారేడుపల్లి, మే 31 (ఆంధ్రజ్యోతి) : ఆరు నెలలుగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించకుండా జలమండలి అధికారులు సాకులు చెబుతున్నారని కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మోండా డివిజన్ పరిధిలోని అంబేడ్కర్‌నగర్ బస్తీలో పర్యటించారు. ప్రధాన మార్గాలతో పాటు అంతర్గత రోడ్లలో డ్రైనేజీ మురుగు నీరు పొంగిపొర్లుతున్న సమస్యను చూసి మారేడుపల్లి జలమండలి జీఎం వినోద్‌కుమార్‌కు ఫోన్ చేసి సమస్య ఉన్న చోటికి రమ్మని ఆదేశించారు. దీంతో హుటాహుటిన చేరుకున్న జీఎంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, నిధులు మంజూరు చేయించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఏ అధికారి అయినా ప్రజల సమస్యపై స్పందించకుంటే బాధ్యతగా ఉన్న ఆ అధికారి ఇంటి ముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు.


ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో కలిసి డ్రైనేజ్ సమస్యను పరిశీలిస్తున్న జీఎం, అధికారులు

ప్రతిపాదనలు సిద్ధం చేశాం

ఈస్ట్ మారేడుపల్లి అంబేడ్కర్‌నగర్ నుంచి టీచర్స్ కాలనీ పార్క్ వరకు 18 ఇంచులతో 650 మీటర్ల పొడవు డ్రైనేజీ పైప లైన్ పనులకు రూ.కోటి 15 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి జలమండలి ప్రధాన కార్యాలయానికి పంపించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు

- కె.వి.వినోద్‌కుమార్, జీఎం, మారేడుపల్లి జలమండలి

చదువుల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

మారేడుపల్లి, మే 31 (ఆంధ్రజ్యోతి) : శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా కొద్ది సంవత్సరాలుగా పేద పిల్లల చదువులకు ఆర్థిక సహాయంతో పాటు నోట్ బుక్స్, బ్యాగులు అందజేస్తున్నామని కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. శనివారం అంబేడ్కర్‌నగర్ బస్తీలో నిరుపేద పిల్లలకు బ్యాగులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.సంతోష్ యాదవ్, రౌతు రాజయ్య, బాబురావు, నర్సింగ్, మల్లేష్, బిక్షపతి, శివ, విష్ణు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని తరలించవద్దు

అడ్డగుట్ట, మే 31 (ఆంధ్రజ్యోతి) : అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాన్ని తరలించకుండా తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న స్థలంలోనే యాభై పడకల ఆస్పత్రి నిర్మించాలని సీపీఎం సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి ఎం.అజయ్‌బాబు డిమాండ్ చేశారు. శనివారం అడ్డగుట్టలోని ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం ముందు సీపీఎం నాయకులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాన్ని తరలిస్తే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. యాభై పడకల ఆస్పత్రికి రెండుసార్లు నిధులు కేటాయించిన స్థలంలోనే ఆస్పత్రి నిర్మించే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాన్ని ఇక్కడే ఉంచి ఆ వెయి గజాల స్థలంలోనే యాభై పడకల స్థలాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ధర్నా ధర్నాలో సీపీఎం నాయకులు వెంకటస్వామి, అంజమ్మ, శారద పాల్గొన్నారు.


శ్రీహరికి బంగారు ఉంగరం బహుకరిస్తున్న ఆర్టీఓ అధికారి ఎర్రస్వామి

ఆత్మీయ వీడ్కోలు

తిరుమలగిరి మే 31(ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి ఆర్టీఏ కార్యాలయంలో గత 35 సంవత్సరాలుగా సేవలందించిన ముదుపుల శ్రీహరి శనివారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ ఆత్మీయ సత్కార కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా ఆర్టీఓ అధికారులు హాజరయ్యారు. తిరుమలగిరి ఆర్టీఓ అంటేనే ప్రథమంగా గుర్తుకువచ్చే పేరు శ్రీహరి అని, ఆయన అడుగుజాడల్లో నడిచి ఆర్టీఏకు పేరు తీసుకురావాల్సిన బాధ్యత ఉందని అధికారులు అన్నారు.

కబ్జా నుంచి పార్కును కాపాడిన హైడ్రా..!


పార్కు స్థలంలో వెలిసిన ఆక్రమణలను తొలగిస్తున్న హైడ్రా సిబ్బంది

హైదరాబాద్ సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి) : మేడ్చల్-మల్కాజిగిరి తూముకుంట మున్సిపాలిటీలోని తూముకుంట గ్రామంలో పార్కును కబ్జాదారుల నుంచి హైడ్రా కాపాడింది. సుమారు 2వేల గజాల విస్తీర్ణంలో ఉన్న పార్కును ఆ పక్కనే స్థలం ఉన్న వ్యక్తి కబ్జా చేశారంటూ నార్త్ పార్కు అవెన్యూ వెంచర్ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో హైడ్రా చర్యలు చేపట్టింది. 97, 108, 109 సర్వే నంబర్లలోని మూడున్నర ఎకరాల్లో 10 ప్లాట్లతో 1997లో నార్త్ పార్క్ అవెన్యూ వెంచర్ వేశారు. అందులో 2వేల గజాల స్థలాన్ని పార్కుకు కేటాయించారు. ఈ పార్కు 27 సంవత్సరాలుగా కొనసాగుతోంది. పార్కు స్థలం తనదంటూ.. గతంలో ఉన్న ఈత కొలనుతో పాటు, పార్కు ప్రహరీని కబ్జాదారుడు కూల్చేశాడని నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. అప్పటి లే ఔట్ ప్రకారం అది పార్కు స్థలమే అని స్థానిక మున్సిపల్ అధికారులతో నిర్ధారించుకున్న తర్వాత హైడ్రా ఆక్రమణలు తొలగించింది. అందులో నిర్మించిన రేకుల షెడ్డుతో పాటు చుట్టూ ఏర్పాటు చేసిన ప్రహరీని కూడా తొలగించింది.

సెట్విన్ కార్యకలాపాల విస్తరణకు ఏర్పాటు


సెట్విన్ కేంద్ర భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

బౌద్ధనగర్, మే 31 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలోని సెట్విన్ కేంద్ర కార్యకలాపాలను విస్తరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తెలిపారు. సీతాఫల్‌మండిలో నిర్మిస్తున్న సెట్విన్ కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతను పాటించాలని వివిధ కోర్సుల నిర్వహణకు వీలుగా భవన సముదాయాన్ని నిర్మించాలని పద్మారావు సూచించారు. సీతాఫల్‌మండి సెట్విన్ సెంటర్ ఇన్‌చార్జి అనిత, అధికారులు ఉన్నారు.

నేటి నుంచి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ


అసిస్టెంట్ సివిల్ సప్లయ్ అధికారి చాముండేశ్వరి

రెజిమెంటల్‌బజార్, మే 31(ఆంధ్రజ్యోతి): ఒకేసారి మూడు నెలల(జూన్, జూలై, ఆగస్టు) సన్నబియ్యం పంపిణీ ఆదివారం ప్రారంభం అవుతున్నట్లు సికింద్రాబాద్ సర్కిల్ 9 అసిస్టెంట్ సివిల్ సప్లయ్ అధికారి చాముండేశ్వరి తెలిపారు. మూడు నెలలకు గాను సాధారణ కార్డు కలిగిన వారికి ఒక్కొక్కరికి 6 కిలోలు చొప్పున 18 కిలోలు, అంత్యోదయ కార్డు ఉన్న వారికి 35 కిలోలు మొత్తం 105 కిలోలు, అన్నపూర్ణ కార్డుదారులకు 10 కిలోల చొప్పున 30 కిలోలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు పెద్ద సంచులు తెచ్చుకోవాలని కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏసీఎస్ఓ సూచించారు.

ప్రభుత్వ విద్యా సంస్థలను పటిష్టం చేయాలి

తార్నాక, మే 31 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా ఫీజుల దోపిడికి పాల్పడుతున్న ప్రైవేటు విద్యా సంస్థలను కట్టడి చేసి ప్రభుత్వ విద్యా సంస్థలను పటిష్టం చేయాలని సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. సింహాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తార్నాకలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా కేంద్రంతో పాటు, ప్రభుత్వం విద్యకు బడ్జెట్‌లో ప్రాధాన్యత కల్పించకుండా విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రాథమిక, ఉన్నత విద్య, ఇంజనీరింగ్, మెడికల్ కోర్సుల ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ నాయకులు మహమ్మద్ మీర్జా, మాజీరుల్లా బేగ్, మహమ్మద్ రిజ్వాన్ హుస్సేన్, మహమ్మద్ వజీద్ సిద్ధిఖీ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేడుకల రిహార్సల్స్



తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దీనిలో భాగంగా సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌ను సన్నద్ధం చేశారు. జూన్ 2వ తేదీన జరిగే వేడుకల రిహార్సల్స్ శనివారం ముగిశాయి. పోలీసు, ఆక్టోపస్, అగ్నిమాపక విభాగం, తెలంగాణ పోలీసుకు చెందిన 1, 2, 3, 4వ బెటాలియన్లు, గురుకుల విద్యార్థులు ఈ రిహార్సల్స్‌లో పాల్గొన్నారు.

సికింద్రాబాద్, (ఆంధ్రజ్యోతి)





